
# అద్దంలో ప్రతిబింబం

అద్దంకి శ్రీనివాస్



ఇంకా అయిదవనేలేదు.

మాఆఫీసులో అందరూ అన్నీ సెటిల్ చేసేసుకొని, ఎక్కడివక్కడే సర్దేసుకొని కూర్చుకున్నారు.

'వచ్చేటప్పుడు ఆలస్యంగా రా. వెళ్ళేటప్పుడు వేగంగా పో' అన్న సూక్తి ఇండియాలోని గవర్నమెంట్ ఉద్యోగులకే వర్తిస్తుందనడానికి నిదర్శనం మా ఆఫీసే.

నాకు మాత్రం వర్క్ ఇంకా పూర్తికాలేదు. అలా అని ఉక్కిరిబిక్కిరయ్యేంత పనిలేదు. జస్ట్... ఈ కేష్ లెక్క పెట్టి, ఎకౌంటెంట్‌కి అప్పజెప్పేస్తే నా పనీ అయిపోయినట్లే. అంటే నేనూ అన్నీ సర్దేసుకోవచ్చునన్నమాటే.

మధ్యాహ్నం నుంచీ రాజారావ్ ఎదుకో చికాగ్గా కనిపిస్తున్నాడు. వర్క్ మీద అంత ఎక్కువగా కాన్‌సంట్రేట్ చేసినట్లుగా కూడా నాకనిపిం



కొత్తగా పెళ్ళయిన వరలక్ష్మి, అరుణ మాట్లాడుకుంటున్నారు.

"మా వారు నన్ను ఎంతో ప్రేమగా 'వరూ' – 'వరూ' అని పిలుస్తారు అంది వరలక్ష్మి.

"మా వారు మాత్రం నన్ను 'అణా' –'అణా' అని పిలుస్తారు చెప్పింది అరుణ.

"అదేంటి అరూ అని పిలవొచ్చుగా" అంది వరలక్ష్మి.

"ఆయనకి కొంచెం డబ్బు పిచ్చిలే చెప్పింది అరుణ."

చడంలేదు. అందుకే రాజారావ్‌ని ఒక కంటితో అబ్జర్వ్ చేస్తూనే నా పని నేను చేసుకుంటున్నాను.

రాజారావ్ నా కొలీగ్ మాత్రమే కాదు. మంచి స్నేహితుడు, ఫ్యామిలీ ఫ్రెండు కూడా. పదిహేనేళ్ళనుంచీ గాఢంగా పెనవేసుకున్న స్నేహం మాది. అందుకే రాజారావ్ అసహనంగా ఉండటాన్ని గమనించిన నాక్కూడా ఏదో ఇబ్బందిగా అనిపిస్తోంది.

రాజారావ్‌కి పెళ్ళయింది. ఇద్దరు పిల్లలు కూడా. పెద్దకొడుకు అరవింద్. పద్నాలుగేళ్ళుంటాయి వాడికి. చిన్నది అమ్మాయి దానికి పదేళ్ళుంటాయి. అరవింద్ నైన్త్ క్లాసు, కూతురు అలేఖ్య,ఫిఫ్త్ క్లాసు చదువుతోంది.

రాజారావ్‌ది చాలా విలక్షణమైన మనస్తత్వం. ఒక్కొక్కసారి ఎంత ఆనందంగా ఉంటాడో ఒక్కోసారి అంతగానూ దుఃఖిస్తూ కూర్చుంటాడు. ఏ విషయం గురించైనా విపరీతంగా ఆలోచించడం అపార్థాలు చేసుకోవడం, కంగారుపడిపోవడం... ఇదే వాడి ధోరణి... ప్రాబ్లమ్స్‌ని తనకు తానుగానే క్రియేట్ చేసుకుంటూ ఉంటాడు. ఎన్నిసార్లు చెప్పినా వాడు తన పద్ధతి మార్చుకోడు. ఎవడి పిచ్చి వాడికానందం కదా...! అందుకే వాడికి చెప్పడం మానేశాను. వాడేమైనా ప్రాబ్లెమ్స్‌ని క్రియేట్ చేసుకుంటే, నాకు చేతనైనంతలో సహాయం చేస్తుంటాను.

ఇటువంటి వింతమనిషి కాబట్టే, వాడుఎందుకు చికాగ్గా ఉన్నాడో, మళ్ళీ వాడికెలాంటి కష్టంవచ్చిపడిందోనని ఆలోచిస్తూ వాణ్ణే గమనిస్తూ కూర్చున్నాను. నా వర్క్ కూడా పూర్తికావస్తోంది. అన్నిసర్దేసి, రాజారావ్ దగ్గరకు వెళ్ళి, విషయం ఎంటో తెలుసుకుందామనుకునేలోపల రాజారావ్ చాలా స్పీడ్‌గా, ఏదో కోల్పోతున్నవాడిలా వెళ్ళిపోవడం కనిపించింది. వేగంగా వెళ్ళి వాణ్ణి ఆపుదామనే అనుకున్నాను.కానీ ఇక్కడఊరుకున్నాను. క్యాష్‌తో వ్యవహారం. అందుకే అయితే నేననుకున్నది నిజమేనన్నమాటే. ఇబ్బందంటే మరేమీ ఉండదు. అసలు వాడు చెప్పే సమస్యలన్నీ అసలు నా దృష్టిలో సమస్యలే కావు. ప్రతీ చిన్నదానికీ వాడలా ఎందుకు వర్రీ అవుతాడో ఇప్పటికూడా నాకర్థం కాని విషయమే...

ఆఫీసు నుంచిఇంటికి వెళ్ళాక ముందు రాజారావ్ ఇంటికి వెళ్ళాలనుకున్నాను. కానీ వీలుపడలేదు. సర్లే రేపు ఆఫీసుకెళ్ళేటప్పుడు కొంచెం ముందు బయల్దేరి వెళ్తే సరిపోతుందనుకున్నాను. అలాగే వెళ్ళాను. నేను వెళ్ళేసరికి రాజారావ్ ఇంట్లో లేడు. అప్పటికే ఆఫీసుకి వెళ్ళిపోయాట్ట.

రాజారావ్ భార్య పద్మ చాలా చురుకైనది. రాజారావ్‌ను మార్చాలని ఆమె ఎన్నోరకాలుగా ప్రయత్నించింది. అయినా ప్రయోజనం శూన్యం. నన్ను చూడగానే రండన్నయ్యా... అంటూ ఆప్యాయంగా పలకరించింది గానీ, ఆమె మొహంలో ఏదో దిగులు గూడుకట్టుకుని ఉండడాన్ని నేను గమనించకపోలేదు. ఏమైందని అడగాలనుకున్నాను. ఈలోగా బయటి నుంచి అరవింద్ వచ్చాడు. వాడి తలకి బ్యాండేజ్ వేసి ఉంది. అది చూసి ఆశ్చర్యపోయిన నేను ఏమైందని అడిగేను.

రాజారావ్ భార్య అందుకొని

"మీకు తెలియందేముందన్నయ్యా... ఆయనే వాణ్ణి రక్తంకారేలా కొట్టారు. నేను ఎంతగా అడ్డుకున్నా వినిపించుకుంటేనా...? ఆయన పిచ్చికోపం ఆయనిదే.. ఎవరి మాటా వినిపించుకోరు.." అంది.

నాకూ ఆమెకూ ఇది మామూలే. వాడులేనపుడు వాడుచేసిన వాటికి బాధపడుతూ నాతోచెప్పుకుంటూ ఉంటుంది.

'అదిసరే... ఎందుకు కొట్టినట్టు?' కారణం అడిగేను. ఆవిడ చెప్పింది. నేను ఆశ్చర్యపోయాను.ఇంత చిన్నవిషయానికి పసివాణ్ణి అంత దారుణంగా దండించడమా..? అయినా పద్నాలుగేళ్లు వచ్చినకొడుకు ఏదైనా తప్పు చేస్తే వాణ్ణి మంచిగా సన్మార్గంలోకి తీసుకురావాలి గానీ, ఇలా గొడ్డును బాదినట్లు బాదితే వాళ్ళు మరీ మొండికెత్తిపోరూ... ఇదేమాట ఆవిడతో అన్నారు. సమాధానం లేదు. అరవింద్ వైపుచూశాను. వాడు మాత్రం నాకేమీ తెలీదన్నట్లుగా మొహంపెట్టాడు. "దిగులుపడకమ్మా నేను మాట్లాడతాను..." అని చెప్పి ఆఫీసుకు బయలుదేరాను.

ఆఫీసుకు వెళ్ళాను కానీ, ఆ రోజు సోమవారం అవడంతో చాలా బిజీగా ఉంది. రాజారావ్‌తో మాట్లాడడం కుదరలేదు. లంచ్ టైమ్‌లో ఇద్దరం కలిసే భోంచేసాం గానీ అప్పుడు ఆ విషయం కదపడం బాగుండదనిపించి ఊరుకున్నాను. సాయంత్రం ఆఫీసయ్యాక వాడే అన్నాడు వెళ్దామా అని. ఇద్దరం కలిసి బయల్దేరాం.

మాటలమధ్యలో వాణ్ణడిగేను, అరవింద్‌ను ఎందుకలా కొట్టావని, "అలాంటి పని చేసిన వాణ్ణి కొట్టాలా.. వద్దా..? మొక్కగా ఉన్నపుడు వంగనిదిమానుగా పెరిగిన తర్వాత వంగుతుందా? అందుకే ఒకసారి బుద్ధొచ్చేలా తంతే గానీ మంచిదారిలోకి రాడు" అన్నాడు.

ఇంతలో వాడిల్లు సమీపంచింది. మా ఇద్దరిదీ ఒకేదారి. వాడింటికి కొంచెం పైకి వెళ్తే మా ఇల్లు వస్తుంది.

"లోపలికి రారా...! కాఫీతాగి వెళ్ళొచ్చు అన్నాడు రాజారావు. లోపలికి వెళ్ళను. ఇప్పుడే వస్తానంటూ వాడు డ్రెస్ ఛేంజ్ చేసుకోడానికి వెళ్ళాడు. రాజారావ్ భార్య కిచెన్‌లో ఉంది. హాల్‌లో అరవింద్ టీవీ చూస్తున్నాడు. వాడితో పాటు వాడి స్నేహితుడు కూడా ఉన్నాడు.

'అరవింద్! ఎలాఉంది?' అడిగాను వాడు "ఫర్వాలేదంకుల్. కొద్దిగా తగ్గిం"దని చెప్పాడు.

"నీ పేరేమిటోయ్?" అడిగాను. అరవింద్ స్నేహితుణ్ణి. సురేష్ అని బదులిచ్చాడు వాడు. అరవింద్ ముఖం ఇంకా డల్‌గానే ఉంది. కారణం అడిగాను. వాడే సమాధానమూ చెప్పలేదు. కానీ వాడిస్నేహితుడు మాత్రం.

మీరెప్పట్నించీ గాన కచేరీలు మొదలెట్టారు అడిగారు. ఓ ఇంటర్వ్యూలో గానమణిని.

'నాకు పెళ్ళయినప్పటి నుంచీ !'

'ఎప్పట్నించి మానేశారు !'

'ఆయన పోయినప్పట్నించీ!'

ఎందుకు ?

'సాధించాలనుకున్నది సాధించేశాను కనుక చెప్పింది."

—చందూవంశీ






ఏమేవ్ కాంతం ! "ఈ బట్టలు ఉతికినట్టుగా లేదే ?" అడిగాడు శ్రీను.

"అదేమిటండీ వుతికానుగా ! ఇంకా మురికిగా వున్నాయేంటి. అక్కడ నుండే అరిచింది."

"అదేం కాదు. జేబులో డబ్బులు వున్నవి వున్నట్టుగా వుంటేను అన్నాడు మురిసిపోతూ" శ్రీను.

చందూవంశీ

"అంకుల్... వీడికి దెబ్బతగలడం వల్ల డాక్టర్ రీడింగ్ చెయ్యొద్దన్నారు. అందుకే వీడివాళ పరీక్ష రాయలేదు. పరీక్ష రాయకపోవడం వల్ల ఫస్ట్‌ర్యాంక్ మిస్ అవుతుందని వీడి బాధ" అంటూ గడగడా చెప్పాడు.

"అయితే ఎప్పుడూ అరవింద్‌కే ఫస్ట్‌ర్యాంక్ వస్తుందా?" మళ్ళీ అడిగాను వాణ్ణే.

"అవునంకుల్... వీడు చాలా బాగా చదువుతాడు. ఎప్పుడూ వీడికే ఫస్ట్ ర్యాంక్. నేనెన్ని సార్లు ట్రైచేసినా నాకు ఫస్ట్ ర్యాంక్ రాలేదు. ఎప్పుడూ నాకు సెకెండ్ ర్యాంకే. మా డాడీ ఏమో ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోవడం లేదని ఎప్పుడూ నన్ను తిడుతూ ఉంటారు. ఈసారి అరవింద్ పరీక్ష రాయలేదుగా. ఇప్పుడు గ్యారెంటీగా ఫస్ట్ ర్యాంక్ నాదే"... అంటూ సురేష్ ఆనందంగా చెప్పాడు.

"నీ స్నేహితుడికి దెబ్బతగిలితే నీకు ఆనందంగా ఉందా..?" అని సూటిగా అడిగేను.

వాడొక్కసారిగా తలదించుకున్నాడు—

"లేదంకుల్... నేనూ వీడు బెస్ట్ ఫ్రెండ్స్... నాకు ఫస్ట్ ర్యాంక్ రావడం లేదని డాడీ తిడుతున్నారు కాబట్టీ, ఈసారి ఫస్ట్ ర్యాంక్ వస్తుందని ఆనందపడ్డాను అంతే" అంటూ మెల్లిగా చెప్పాడు.

"అయితే అరవింద్ పరీక్ష రాయలేదనీ, ఫస్ట్ ర్యాంక్ నీకే వస్తుందని మీ డాడీకి చెప్పావా..? మళ్ళీ ప్రశ్నించాను.

"లేదంకుల్... మా డాడీయే నాతో చెప్పారు. ఈసారైనా బాగారాసి ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకో. మూడొంతులు అరవింద్ రేపు పరీక్ష రాయడు. రాసినా అంతబాగా రాయలేడు అని" చెప్పాడు సురేష్.

"ఏంటీ మీ డాడీ అలా చెప్పారా..? మీ డాడీ పేరేమిటి?" అడిగాను.

ఈలోగా డ్రెస్ మార్చుకుని వచ్చిన రాజారావ్ మా మాటల్ని విని—

"అదేరా... ఈ పక్క వీధిలోనే ఉంటాడు. ప్రసాదరావని... నా ఫ్రెండు. నీకోసారి మార్కెట్‌లో కనిపిస్తే పరిచయం చేశాను గుర్తుందా? అతనే సురేష్ డాడీ" అంటూ కల్పించుకొని మరీ చెప్పాడు.

సురేష్ మాటల్నిబట్టి నాకొక విషయం ఖచ్చితంగా తేలిపోయింది. వెంటనే రాజారావ్‌ని అడిగేను.

"అయితే అరవింద్ గురించి నిన్న నీకు చెప్పింది ప్రసాదరావే కదూ..."

"అరె... అవును... అంత ఖచ్చితంగా ఎలా ఊహించావ్? నేను నీకు చెప్పనే లేదే" అంటూ ఆశ్చర్యపోయాడు రాజారావ్.

వెంటనే మిస్టరీ వీడిపోయింది.

అరవింద్‌ని పరీక్ష రాయకుండాచేసి, తన కొడుకు సురేష్‌కి ఫస్ట్ ర్యాంక్ వచ్చేలా చేద్దామనుకున్నాడన్నమాట ప్రసాదరావు. అందుకు రాజారావ్‌ను వాడుకున్నాడు.

ప్రసాదరావు రొట్టె విరిగి బురదలో పడింది. వెంటనే రాజారావ్‌ని ప్రసాదరావింటికి బయలుదేరతీశాను. రాజరావ్‌ని చూస్తే చాలా జాలేసింది. ఎవరేం చెప్పినా గుడ్డిగా నమ్మేసే మనస్తత్వం వాడిది. అందుకే చాలా చిన్న విషయానికి ఇంతగా అవస్థలు పడవలసి వస్తోంది.

ప్రసాదరావును మొదటిసారి చూసినప్పుడే అతడెలాంటివాడో నాకు అర్థమైంది. అదేపనిగా తన గురించి గొప్పలు చెప్పుకుంటూ ఉంటాడు.

తన కొడుకు ఫస్ట్ ర్యాంక్ తెచ్చుకోవాలని ఆశపడ్డాడు. కానీ అరవింద్ అందుకు అడ్డుగా ఉన్నాడు. రాజారావ్ దుందుడుకు స్వభావం తెలిసిన ప్రసాదరావ్ అరవింద్ మీద లేనిపోని చాడీలు చెప్పాడు. సిగరెట్లు కాలుస్తున్నాడనీ, తను చూసి ఎన్నోసార్లు మందలించాననీ వాటి సారాంశం. రాజారావ్ అరవింద్‌ని కొడతాడనీ, దాంతో అరవింద్ మానసికంగా కృంగిపోయి పరీక్ష పాడుచేస్తాడని ప్రసాదరావు పన్నాగం అన్నమాట.

రాజారావ్ అసలే ఆవేశపరుడు. వాడికెలా ఎక్కించాలో సరిగ్గా అలానే ఎక్కించాడు ప్రసాదరావు. దాంతో రాజారావ్ అరవింద్‌ని చావగొట్టాడు. వాడి తలచిట్లింది. ప్రసాదరావు పథకం పారింది. అరవింద్ పరీక్ష రాయలేకపోయాడు.

మేం వెళ్ళేసరికి ప్రసాదరావ్ ఇంట్లోనే ఉన్నాడు. "కంగ్రాట్యులేషన్స్ ప్రసాదరావ్... మీ సురేష్‌కి ఫస్ట్ ర్యాంక్ వస్తుందటగా" అన్నాన్నేను.

ప్రసాదరావ్ బిత్తరపోయాడు. ఏదో అనబోతుండగా... "సారీ మిస్టర్ ప్రసాదరావ్... నాకు విషయమంతా మీ సురేష్ మాటల ద్వారా తెలిసిపోయింది. అనవసరంగా బుకాయించకు. ఇది ఒక స్టూడెంట్ భవిష్యత్‌కి సంబంధించిన సమస్య. నువ్వు వేసిన నింద అరవింద్ మనసుని ఎంతగా కృంగ దీస్తుందో ఆలోచించు. ఒక్కసారి అరవింద్ స్థానంలో మీ సురేష్ ఉంటే ఎలా ఉంటుందో ఆలోచించు.

నువ్వు చెప్పినవన్నీ నమ్మి రాజారావ్ వాణ్ణి చావగొట్టాడు. ఎడ్యుకేటెడ్ అయివుండి... పిల్లల్లో కక్షలు, కుట్రలు పెరగకుండా చూడవలసిన పెద్దవాళ్ళమైన మనమే ఇలాంటివి చేస్తే ఇంక చిన్న పిల్లలెలా తయారవుతారో ఆలోచించు. ప్లీజ్... ఇకనైనా నిజం ఒప్పుకొని నీ తప్పును సరిదిద్దుకో..." ఆవేశంగానే అన్నాను.

ప్రసాదరావ్ మొహం మాడిపోయింది. ఊహించని ఈ పరిణామానికి బిత్తరపోయాడు. చేసిన తప్పు తెలిసిపోయి దొంగలా దొరికిపోయాననో, లేక నిజంగానే మార్పు వచ్చిందో గానీ 'సారీ' చెప్పి, తాను అరవింద్‌పై చెప్పినదంతా నిజం కాదని, కావాలనే అలా చెప్పానని రాజారావ్ ముందు ఒప్పేసుకున్నాడు.

రాజారావ్ కూడా అలా శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు.

"నీ తొందరపాటు వల్ల చూసావా ఏం జరిగిందో. ఈ రోజు ఇదయింది. రేపు ఇంకొకటవుతుంది. ఇది చిన్న విషయం కాబట్టీ సరిపోయింది. లేకపోతే నువ్వు చేసిన పనికి నీ అరవింద్ నీకు దక్కేవాడే కాదు—" అని నేను మందలించేసరికి మొహాన్ని కన్నీళ్ళలో దాచుకున్నాడు.

వెంటనే ఇద్దరం వాడింటికి బయలుదేరాం. ఇంటికి వెళ్ళగానే అరవింద్‌ని అమాంతంగా కౌగిలించుకొని, దాదాపు ఏడ్చినంతపని చేస్తుంటే అరవింద్, రాజారావ్ భార్య అయోమయంలో పడిపోయారు. రాజారావ్ మాత్రం అరవింద్‌ని ముద్దుపెట్టుకొని సారీ చెప్పి, మళ్ళీ కౌగిలించుకున్నాడు.

నిన్న దారుణంగా కొట్టిన తండ్రే తనను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుంటే ఏమనాలో తోచలేదు అరవింద్‌కి.

ఎదిగే పిల్లలు అద్దం లాంటి వాళ్ళు. తల్లిదండ్రులు ప్రతిబింబాల్లాంటివారు. తల్లిదండ్రులు ఏ రంగు పులుముకొని పిల్లల్లోకి తొంగిచూస్తే వాళ్ళూ ఆ రంగులోనే కనబడతారు. ఎందరో పిల్లలు మేధావులుగా ఎదుగుతున్నారంటే, మరెందరో పనికిరాని వాళ్ళుగా మిగిలిపోతున్నారంటే అందుకు బాధ్యులు పెద్దలే. ఇవే మాటలు రాజారావ్‌తో అని ఇంక వెళ్తానని లేచాను.

★